www.aksharadarbar.com
సోమవారం 15, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక : 138 | పేజీలు : 04 | వెల : 05

- చర్చనీయాంశమైన సిటీలోని ఓ సబ్ రిజిస్ట్రార్ వ్యవహారం
- రెండేళ్ల కింద చేర్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విధులు
- పెద్ద సంఖ్యలో నాన్ లేఅవుట్ ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేశారని ఫిర్యాదులు
- విచారణలో అక్రమాలు నిజమేనని నిర్ధారణ
- 2023 ఫిబ్రవరి 28న తమ ఉన్నతాధికారికి మెదక్ డీఆర్ నివేదిక
- కొద్ది నెలల క్రితం వరంగల్ ఉన్నతాధికారులకు చేరిన లెటర్
- చర్యలు తీసుకోవడంలో తాత్సారంపై అనుమానాలు

అక్రమార్గనే లక్ష్యంగా విధుల నిర్వహణలో నిబంధనలకు పాతర

రాజాది గ్రేట్!

అక్రమార్కుల బాగోతం రిజిస్ట్రేషన్ శాఖకు మాయని మచ్చ తెస్తున్నది. కొంత మంది అధికారులతో ఆ శాఖ పరువు మంట గలుస్తున్నది. ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అనేక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ కాసులకు కక్కుర్తిపడుతున్న కొందరు సబ్ రిజిస్ట్రార్లు తప్పుదోవపడుతున్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ అందినకాడికి దండుకుంటున్నారు. శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నా, సస్పెన్షన్ వేటు వేస్తున్నా తగ్గేదేలే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఈ శాఖలో అక్రమాలకు పాల్పడిన ఓ సబ్ రిజిస్ట్రార్ ఉదంతం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. వరంగల్ నగరంలోని ఓ బడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఒక సబ్ రిజిస్ట్రార్ పొరుగు జిల్లాలో పనిచేసిన సమయంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించి, స్వ ప్రయోజనాల కోసం కోసం అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డారని, పెద్ద సంఖ్యలో నాన్ లేఅవుట్ ప్లాట్లలకు రిజిస్ట్రేషన్ చేశారని ఉన్నతాధికారుల విచారణలోనూ తేలింది. అయితే రెండు సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటి వరకు సదరు సబ్ రిజిస్ట్రార్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలకు తావిస్తోంది. శాఖలోని ఉన్నత స్థాయి అధికారుల అండతోనే సదరు సబ్ రిజిస్ట్రార్ దర్జాగా ఇక్కడ విధులు నిర్వహిస్తుండటం డిపార్ట్ మెంట్ లో సర్వత్రా చర్చనీయాంశమైంది. పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టజెప్పి ఈ సబ్ రిజిస్ట్రార్ రాజులా ఇక్కడ కూడా నిబంధనలకు పాతరేస్తూ నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిసింది. - అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

రేషన్ కార్డు కంపల్సరీ

- ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు
- 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 13 వరకు లోన్లు తీసుకున్నోళ్లు అర్హులు
- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

పంటల రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మార్గదర్శకాలు విడుదల చేసింది. కుటుంబానికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాల బకాయిలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుందని, రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్ కార్డు ప్రామాణికమని తెలిపింది. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్ధిదారుల రుణ ఖాతాల్లోనే జమ కానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్ము విడుదల చేయనున్నారు.

03

– అక్షర దర్బార్, హైదరాబాద్

ప్రజల అభిప్రాయాలే ప్రభుత్వ ఉత్తర్వులు

- రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసాపై తీర్మానం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హనుమకొండ కలెక్టరేట్ లో రైతులతో సమావేశం
- పాల్గొన్న మంత్రులు తుమ్మల, పొంగులేటి, సురేఖ, సీతక్క
- హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రైతులు
- రైతు భరోసా అమలుపై అభిప్రాయాలను వెల్లడించిన కర్షకులు

03

కాంగ్రెస్‌లోకి పటాన్ చెరు ఎమ్మెల్యే

మరికొందరు బీఆర్ఎస్ నేతలు కూడా

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి ఎమ్మెల్యేల వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా బీఆర్ఎస్ కు చెందిన పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితోపాటు ఆ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన గాలి అనిల్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మహిపాల్ రెడ్డి చేరికతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య పదికి చేరింది. – అక్షర దర్బార్, హైదరాబాద్

రాజాధి గ్రేట్!

అక్రమార్జనే లక్ష్యంగా విధుల నిర్వహణలో నిబంధనలకు పాతర

- చర్చనీయాంశమైన సిటీలోని ఓ సబ్ రిజిస్ట్రార్ వ్యవహారం
- రెండేళ్ల కింద చేర్యాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విధులు
- పెద్ద సంఖ్యలో నాన్ లేఅవుట్ ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేశారని ఫిర్యాదులు
- విచారణలో అక్రమాలు నిజమేనని నిర్ధారణ
- 2023 ఫిబ్రవరి 28న తమ ఉన్నతాధికారికి మెదక్ డీఆర్ నివేదిక
- కొద్ది నెలల క్రితం వరంగల్ ఉన్నతాధికారులకు చేరిన లెటర్
- చర్యలు తీసుకోవడంలో తాత్సారంపై అనుమానాలు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి : అక్రమార్కుల బాగోతం రిజిస్ట్రేషన్ శాఖకు మాయని మచ్చ తెస్తున్నది. కొంత మంది అధికారులతో ఆ శాఖ పరువు మంట గలుస్తున్నది. ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అనేక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ కాసులకు కక్కుర్తిపడుతున్న కొందరు సబ్ రిజిస్ట్రార్లు తప్పుదోవపడుతున్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ అందినకాడికి దండుకుంటున్నారు. శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నా, సస్పెన్షన్ వేటు వేస్తున్నా తగ్గేదేలే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఈ శాఖలో అక్రమాలకు పాల్పడిన ఓ సబ్ రిజిస్ట్రార్ ఉదంతం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. వరంగల్ నగరంలోని ఓ బడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఒక సబ్ రిజిస్ట్రార్ పొరుగు జిల్లాలో పనిచేసిన సమయంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కున్నారు. ప్రభుత్వ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించి, స్వ ప్రయోజనాల కోసం కోసం అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డారని, పెద్ద సంఖ్యలో నాన్ లేఅవుట్ ప్లాట్లలకు రిజిస్ట్రేషన్ చేశారని ఉన్నతాధికారుల విచారణలోనూ తేలింది. అయితే రెండు సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటి వరకు సదరు సబ్ రిజిస్ట్రార్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలకు తావిస్తోంది. శాఖలోని ఉన్నత స్థాయి అధికారుల అండతోనే సదరు సబ్ రిజిస్ట్రార్ దర్జాగా ఇక్కడ విధులు నిర్వహిస్తుండటం డిపార్ట్ మెంట్ లో సర్వత్రా చర్చనీయాంశమైంది. పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టజెప్పి ఈ సబ్ రిజిస్ట్రార్ రాజులా ఇక్కడ కూడా నిబంధనలకు పాతరేస్తూ నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిసింది.

అక్రమాల్లో రా'రాజు'

సిటీలోని హాట్ కేక్ వంటి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తన రూటే సప'రేట్' అనే రీతిలో నడుచుకుంటున్న సబ్ రిజిస్ట్రార్ వ్యవహారం ఇటీవలి కాలంగా డిపార్ట్‌మెంట్‌లో చర్చనీయాంశమవుతోంది. గతంలో సిద్దిపేట జిల్లాలోని చేర్యాలలో సబ్ రిజిస్ట్రార్‌గా కొన్నేండ్లు విధులు నిర్వహించారు. అక్కడ పనిచేసిన సమయంలో ఆయన చేసిన ఘన కార్యాలు అన్నీ ఇన్నీ కావు. ఆశించినవి ముడితే చాలు ఫైల్‌కు రెక్కలొచ్చినట్లే.. నాన్ లేఅవుట్ ప్లాట్‌ను కూడా గంటల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ చేయగల సిద్ధ హస్తుడని పేరుంది. సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన కాలంలో ఐదు పది కాదు ఏకంగా పెద్ద సంఖ్యలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేశాడని, 2020 ఆగస్టు 26న ప్రభుత్వం విడుదల చేసిన 257 సర్క్యులర్ కు విరుద్ధంగా నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశాడని ఉన్నధికారులకు ఫిర్యాదులు అందాయి. విచారణ జరిపిన ఉన్నతాధికారులు సబ్ రిజిస్ట్రార్‌పై ఆరోపణలు నిజమేనని తేల్చారు. పెద్ద సంఖ్యలో నాన్ లేవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారని నిర్ధారణకు వచ్చి అక్రమ రిజిస్ట్రేషన్ లపై డాక్యుమెంట్ల నెంబర్లతో సహా నివేదికను రూపొందించారు. ఈ విచారణ నివేదికను రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మెదక్ జిల్లా రిజిస్ట్రార్ 2023 ఫిబ్రవరి 28న (లెటర్ నంబర్ MV /215/2023) తమ శాఖ ఉన్నతాధికారికి పంపారు. అప్పటికే చేర్యాలలో అక్రమాలకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్ బదిలీపై వరంగల్ నగరానికి వచ్చారు. దీంతో ఇది తన పరిధిలో లేనందున మెదక్ డీఆర్ తనకు పంపిన విచారణ నివేదికను రిజిస్ట్రేషన్ శాఖలోని ఉన్నతాధికారి ఆ విచారణ నివేదికను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తమ శాఖ ఉన్నతాధికారికి పంపినట్లు తెలిసింది.

పక్కన పడిన నివేదిక

తమకు అందిన విచారణ నివేదిక ఆధారంగా ఇక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్ట్రార్ పై వరంగల్ ఉన్నతాధికారి శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే నివేదిక అంది నాలుగు నెలలు గడిచినా చేర్యాలలో అక్రమాలకు పాల్పడి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్ట్రార్ పై ఎలాంటి చర్యలు లేకపోవడం చర్చకు తెరలేచింది. అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో తేలిన నివేదికను ఉన్నతాధికారి పక్కన పెట్టేసి బాధ్యుడైన సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవడానికి తాత్సారం చేస్తుండటంలో మతలబేంటి అనే అంశంపై ప్రస్తుతం అనేక రకాల అనుమానాలు ముసురుకున్నాయి. చేర్యాలలో ఆరోపణలు ఎదుర్కొని బదిలీపై వచ్చిన సబ్ రిజిస్ట్రార్ ఇక్కడ కూడా నాన్ లేఔట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేస్తున్నారనే ఫిర్యాదుల వెల్లువతో ఇటీవల కాలంగా ప్రభుత్ నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రధానంగా అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో నిర్ధారణ అయినా కూడా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోబోతుండటం అక్రమార్కులను ప్రోత్సహించినట్లు అవుతుందనే చర్చ సాగుతోంది. నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణలపై గతంలో ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, అదే ఆరోపణలు నిర్ధారణ అయినప్పటికీ చర్యల కోసం నివేదిక అందినప్పటికీ బాధ్యుడైన సబ్ రిజిస్ట్రార్ ఎంచక్కా విధుల్లో కొనసాగుతుండటం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సదరు సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సిందే.

సిరుల గని

- భూపాలపల్లి ఏరియా ఆవిర్భవించి 36 వసంతాలు
- ఆరు గనుల్లో బొగ్గు ఉత్పత్తి
- గనుల ఆవిర్భావంతో కుగ్రామం భూపాలపల్లి జిల్లా కేంద్రం
- ప్రత్యక్షంగా వేలాది కుటుంబాలకు పరోక్షంగా ఉద్యోగ ఉపాధి కల్పన
- గనుల తవ్వకానికి శ్రీకారం చుట్టిన నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్
- పారిశ్రామిక ప్రగతి సాధించిన భూపాలపల్లి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సరిగ్గా ఇదే రోజు (జులై 15న) భూపాలపల్లిలో పారిశ్రామిక ప్రగతి బీజం పడింది నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1988 జూలై 15న భూపాలపల్లి ఏరియాలో కే టి కే 1వ భూగర్భ గని బొగ్గు తవ్వకానికి శంకుస్థాపన చేశారు ఓరుగల్లు సామ్రాజ్యాన్న పాలించిన కాకతీయ రాజవంశీయులు పేరిట కాకతీయఖనిగా భూపాలపల్లి బొగ్గు గనులకు నామకరణం చేశారు మొదటిసారిగా 1992లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైంది నాటి నుండి నేటి వరకు దినదినభివృద్ధి చెందుతూ నాలుగు భూగర్భ గనులు, రెండు ఉపరితల గనులు నుండి గనుల సంఖ్య మొత్తం ఆరుకు చేరింది. కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి సింగరేణి అడుగిడడంతో నగర పంచాయతీగా, మున్సిపాలిటీగా, జిల్లా కేంద్రం అయింది. ప్రత్యక్షంగా ఐదు వేల పైచిలుకు మందికి సింగరేణి సంస్థ ఉద్యోగ అవకాశాలు కల్పించగా పరోక్షంగా వేలాదిమంది ఉద్యోగ ఉపాధి పొంది జీవనం కొనసాగిస్తున్నారు. భూపాలపల్లి ప్రాంతంలో భవిష్య తరాలకు ఉపయోగపడే విధంగా బొగ్గునిక్షేపాల నిలువలు ఉన్నాయి ఇదే కాకుండా అత్యంత నాణ్యమైన బి గ్రేడ్ బొగ్గు నిక్షేపాలు ఉన్న ప్రాంతంగా భూపాలపల్లి ఘనత సాధించింది. బొగ్గు ఉత్పత్తి తో పాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించిన సింగరేణి భూపాలపల్లి ఏరియాలో 10 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను నిర్మించి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది తాడిచర్ల -2 మరి కొన్ని నూతన గనులు ఈ ప్రాంతంలోనే రానున్నాయి.

ప్రజల అభిప్రాయాలే ప్రభుత్వ ఉత్తర్వులు

- రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసాపై తీర్మానం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హనుమకొండ కలెక్టరేట్ లో రైతులతో సమావేశం
- పాల్గొన్న మంత్రులు తుమ్మల, పొంగులేటి, సురేఖ, సీతక్క
- హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రైతులు
- రైతు భరోసా అమలుపై అభిప్రాయాలను వెల్లడించిన కర్షకులు

అక్షర దర్బార్, హనుమకొండ: రైతు భరోసా పథకాన్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలను నిర్వహించి రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభ సమావేశాల్లో చర్చించిన అంశాలను తీర్మానం చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రైతు భరోసా పథకం విధివిధానాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్ మల్లు భట్టి విక్రమార్క, సభ్యులైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు హాజరయ్యారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీలను ప్రకటించామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హామీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సాగు కోసం రైతులకు ఒక దఫా పంట సాయాన్ని చెల్లించామని తెలిపారు. రాష్ట్రంలోని రైతులందరి అభిప్రాయాల మేరకు ప్రజా ప్రభుత్వం రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కేబినెట్ సబ్ కమిటీ రైతుల అభిప్రాయాలను రాష్ట్రవ్యాప్తంగా తీసుకుంటుందని, రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభలో అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో చర్చించి రైతు భరోసా కోసం తీర్మానం చేయనున్నట్లు చెప్పారు. రైతులకు పంట సాయం కోసం ప్రభుత్వం అందించే ప్రతి పైసా ఎక్కడ కూడా దుర్వినియోగం కాకూడదనే రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలను ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో సేకరిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా విషయంలో ప్రజల అభిప్రాయమే జీవోగా

రాబోతుందన్నారు. సంపూర్ణంగా ప్రజలు ఏమి చెబితే దాన్నే అమలు చేస్తామన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విషయంలో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశాల్లో ప్రతి రైతు చెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని వాటిపై చర్చిస్తామన్నారు.

- అవకతవకలు జరగద్దనే..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం తమ ప్రభుత్వం ఏర్పడిందని, తెలంగాణలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతుల ఖాతాల్లో రూ.7562 కోట్లను ప్రభుత్వం జమ చేసిందన్నారు. రైతుబంధు లో జరిగిన అనేక అవకతవకలు రైతు భరోసా విషయంలో జరగకూడదనే ఉద్దేశంతోనే రైతుల అభిప్రాయాలను తీసుకొనేందుకు సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్య రైతులు, చిన్న, సన్న కారు రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందనే సమావేశాల్లో అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు చెప్పారు.

- వెనుకడుగు వేయదు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదోడి రాజ్యం రావాలని, మంచి ప్రభుత్వం కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని, అందుకు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని పేర్కొన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమాలను తమ ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రైతులను, నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం ప్రధాన ప్రతిపక్షం చేస్తుందన్నారు. ఇన్కమ్ టాక్స్, పాన్ కార్డ్ ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వరని చేస్తున్న దుష్ప్రచారం సరికాదన్నారు. రైతులకు సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేయదని, రైతుల నిర్ణయాలే ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలుగా పరిగణిస్తామన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో అందించిన పథకంలో లోపాలు ఉన్నాయన్నారు. నిజమైన రైతులకు, కష్టపడే రైతులకు రైతుబంధుతో అన్యాయం జరుగుతుందన్నారు. పేరుకే పెట్టుబడి పథకం అయినా నిజమైన రైతులకు అందలేదన్నారు.

- అర్హులైన రైతులకు..

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అర్హులైన రైతులకు రైతు భరోసాను ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణతోనే న్యాయం జరుగుతుందని, నాలుగు గోడల మధ్య జరగదని ప్రజల హర్షించే విధంగా రైతు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని అన్నారు. రైతు భరోసా ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన పలువురు రైతులు, యువ రైతులు, ప్రొఫెసర్లు, వైద్యులు రైతు భరోసా కు సంబంధించి పలు సూచనలు చేశారు.

- శాసనసభలో చర్చిస్తాం

అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాత్రికేయులతో మాట్లాడుతూ.. రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభలో రైతు భరోసా పథకం రూపకల్పనకు చర్చిస్తామన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉపాధి హామీ పథకం కూలి నుండి ప్రజలందరూ ప్రత్యక్షంగా పరోక్షంగా వస్తున్న పన్నులను ప్రతి రూపాయిని ఆదా చేసి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తామన్నారు. అందుకు ఉప సంఘంతో అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నామని, కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమక్షంలో ప్రజల అభిప్రాయాలనే ప్రభుత్వ ఉత్తర్వులుగా చారిత్రాత్మక నిర్ణయంగా తీసుకురావడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, డాక్టర్ మురళి నాయక్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అండ్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, దివాకర, ఉమ్మడి జిల్లా రైతులు రైతు సంఘాల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు కంపల్సరీ

- ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు
- 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 13 వరకు లోన్లు తీసుకున్నోళ్లు అర్హులు
- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

అక్షర దర్బార్, హైదరాబాద్: పంటల రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మార్గదర్శకాలు విడుదల చేసింది. కుటుంబానికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాల బకాయిలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుందని, రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్ కార్డు ప్రామాణికమని తెలిపింది. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్ధిదారుల రుణ ఖాతాల్లోనే జమ కానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్ము విడుదల చేయనున్నారు.

- సందేహాలకు ప్రత్యేక విభాగం

ఎస్‌హెచ్‌జీ, జేఎల్‌జీ, ఆర్‌ఎంజీ, ఎల్‌ఈసీఎస్ రుణాలకు, రీ–షెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలు తీర్చేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రైతు సమస్యలు ఉంటే 30 రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్ చూడొచ్చు, లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చని వెల్లడించింది.

ఐదు రోజుల పాటు వర్షాలు

పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

షియర్ జోన్ ప్రభావంతో వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ

ఆ మూడు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక

అక్షర దర్బార్, హైదరాబాద్: రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ ప్రాంతాల్లో వర్షాలు కురియవచ్చునని తెలిపింది. ఆగ్నేయ, పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనంతో పాటు షియర్ జోన్ ఏర్పడిందని... ఈ ప్రభావంతో వర్షాలు కురుస్తాయని తెలిపింది. సోమవారం కరీంనగర్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, జనగామ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ జిల్లాల్లో ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

అక్షర దర్బార్, మామునూర్: గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విద్యార్థులకు సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై మామునూర్ పోలీసుల అధ్వర్యంలో సోమవారం బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందని, ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన 8712584473కు సమాచారం అందించాలని, తద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, మామునూర్ ఏసీపీ తిరుపతి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి , ఇన్ స్పెక్టర్ రవి, ఏనుమాముల ఇన్ స్పెక్టర్ పులిరమేష్, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రకాశ్, డా.సయ్యద్ ముస్తాక్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డా.తిరుపతి, ఎస్సై శ్రీకాంత్, సంగెం ఎస్సై సురేష్‌తో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా నాయకుడు బొల్లం అశోక్

అక్షర దర్బార్,తొర్రూరు : అంగన్వాడీలకు నష్టం కల్గించే జీవో నెంబర్ 10ని రద్దుచేసి, పెండింగ్లో ఉన్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు బొల్లం అశోక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఇంటిని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ముట్టడించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ వారి ఇంటి ముందు ధర్నా చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకురాలు శ్రీలతకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొర్రూరు ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గండి శైలజ, పసుల స్వరూప, సిఐటియు జిల్లా నాయకుడు బొల్లం అశోక్ లు పాల్గొని మాట్లాడుతూ.. 2023లో 24 రోజుల సమ్మె రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినపుడు అప్పటి ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని, ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో నెంబర్ 10ని తీసుకొచ్చి అంగన్వాడీలకు నష్టం

కల్గించేలా ఈ ప్రభుత్వం చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో వలన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు రిటైర్మెంట్ నష్టం కలిగించి అతి తక్కువ డబ్బులు చెల్లించి రిటైర్మెంట్ చేసి ఇంటికి పంపించాలని ప్రభుత్వం కుట్రకు పాల్పడుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, మార్క సాంబయ్య, ఎండీ.యాకుబ్, యాకన్న, అంగన్వాడి టీచర్లు సుకన్య, మంజుల, యాకలక్ష్మి, యూనీస్, సరళ, సైదాబీ, సురేఖ, అరుణ, వెంకటలక్ష్మి, లలిత, సంధ్యారాణి, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులే

సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి

అక్షర దర్బార్,తొర్రూరు: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో సీపీఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్రంలో రాజకీయాలు సమర్థవంతంగా లేవని, బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై ప్రజలు అర్థం చేసుకొని మొన్న జరిగిన ఉప ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూట కట్టకుండానే 14 స్థానాల్లో పోటీ చేసి కేవలం రెండు స్థానాలకే పరిమితమైందని అన్నారు. బీజేపీ విధానాలపై జాతీయస్థాయిలో పోరాటాలు

నిర్వహిస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి, సీపీఐ మండల కార్యదర్శి బంధు మహేందర్, సహాయ కార్యదర్శి కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గణపురం లక్ష్మణ్, డిహెచ్‌పిఎస్ నాయకులు గూడెల్లి ఎల్లయ్య, కోటగిరి యాకాంతం, శ్యాంసుందర్, బూరుగు యాదగిరి, వెంకన్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు ఒకరు బలి

మృతుడు రైల్వే ఉద్యోగి

జనగామ జిల్లాలో విషాదం

అక్షర దర్బార్, రఘునాథపల్లి: ఆన్ లైన్ బెట్టింగ్ వల్ల ఆర్థికంగా నష్టపోయిన ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రఘునాథపల్లి మండలానికి చెందిన యువకుడు ద్యావర రాజు ఆన్ లైన్ బెట్టింగ్ తో నష్టపోయాడు. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధ తాళలేక మనస్థాపంతో సోమవారం రఘునాథపల్లి రైల్వే స్టేషన్ లో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు రైల్వే



ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సివిల్ రైట్స్ డేను

అమలు చేయాలి

అక్షర దర్బార్, మహదేవపూర్ : మండలంలోని ఆయా గ్రామాలలో సివిల్ రైట్స్ డే ను అమలు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తాసిల్దార్ ప్రహల్లాద రాథోడ్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామాలలో సంబంధిత అధికారులతో కలిసి దళిత అన గారిన వర్గాల ప్రజల ప్రాథమిక హక్కుల ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను వారికి రావాల్సిన అన్ని ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్,ఉపాధ్యక్షుడు తలారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు. సహాయ కార్యదర్శి రాములు పాల్గొన్నారు.